క్లుప్తంగా

జగన్‌ను కలిసిన ఆలూరు



మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆలూరు సాంబశివారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం



విద్యార్థులకు నగదు అందజేస్తున్న దృశ్యం

పామిడి: పట్టణ టీసీ హైస్కూల్‌లో 1990–91 బ్యాచ్ పదోతరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో పది ప్రతిభావంత విద్యార్థులను గురువారం నగదు బహుమతులతో ప్రోత్సహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పదిలో అత్యుత్తమ ప్రతిభతో 1,2,3 స్థానాల్లో వరుసగా నిలిచిన జే సుబహాన్‌కు రూ.5వేలు, మణిదీప్‌కు రూ.3వేలు, విజయ్‌కు రూ. 2వేలు చొప్పున నగదు అందజేశారు. అలాగే మ్యాథ్స్‌లో వందకు వంద మార్కులు సాధించిన తస్నూమ్‌కు మ్యాథ్స్ టీచర్ రామతులసి సౌజన్యంతో పూర్వ విద్యార్థులు రూ.2116లు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కే రామ్‌కుమార్, ఎన్‌సీసీ యూనిట్ అధికారి వై.రామాంజనేయులు, పూర్వ విద్యార్థులు ఎం సీ షఫీ, పరదేశి అనిల్‌కుమార్‌రాజా, వీ బుచ్చిబాబు, నాగరాజారావు, బాబాసలాం, గాది లింగప్ప, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వీల్ చైర్ వితరణ



దివ్యాంగురాలు అంజలికి వీల్‌చైర్ వితరణ చేస్తున్న బొంబాయి రమేష్ నాయుడు

యాడికి: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం పుట్టుకతోనే మంచానికే పరిమితమైన దివ్యాంగురాలికి వీల్ చైర్‌ను వైఎస్సార్‌సీపీ నాయకుడు బొంబాయి రమేష్ నాయుడు అందజేశారు. మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీకి చెందిన నారాయణ రెడ్డి కూతురు అంజలి పుట్టుకతోనే దివ్యాంగురాలు. సమస్య తెలుసుకున్న బొంబాయి రమేష్ నాయుడు తన సొంత నిధులతో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆమెకు వీల్‌చైర్ సమకూర్చారు. కార్యక్రమంలో సర్పంచ అనురాధ, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

గుత్తి రూరల్: మండలంలోని అనగానదొడ్డి గ్రామ శివారులో బుధవారం అర్ధరాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఐదుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్ఐ నబీరసూల్ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పూలకుంట గ్రామానికి చెందిన చంద్రశేఖర్ తన పెదనాన్న కుమార్తె వివాహం ఉండటంతో సమీప బంధువు తిమ్మరాజుతో కలసి పెళ్లి పత్రికలు పంచేందుకు గుత్తితో పాటుగా మరికొన్ని చోట్లకు వెళ్లారు. అనంతరం తిరిగి గ్రామానికి వెళ్తుండగా అనగానదొడ్డి క్రాస్ వద్ద గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ గౌడ్, శ్రీకాంత్, బోయ హరీష్ ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఘటనలో తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు గుంతకల్లు, కర్నూలు, బెంగళూరు ఆస్పత్రులకు తరలించారు. గురువారం ఉదయం విషయం తెలుసుకున్న ఎస్ఐ నబీరసూల్ అనగానదొడ్డి క్రాస్ వద్దకు వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గురైన రెండు ద్విచక్రవాహనాలను గుత్తి పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుండె వైద్య శిబిరానికి స్పందన



గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు: మండలంలోని ఎ.తిమ్మాపురం గ్రామంలో గురువారం మై హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మార్క్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సిబ్బంది 106 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు మేకల ధన, పరదేశి రామ్మూర్తి, పసుల సురేష్, రాజు బిల్లి మధు, ఉగ్గం రవి, మహేంద్ర తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెలు



శింగనమలలో 500 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

సాక్షి బృందం: తాడిపత్రి, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గంలో గురువారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయా కార్యాలయాల వద్ద జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. తాడిపత్రి మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి జెండా ఎగురవేశారు. అలాగే గుంతకల్లులోని మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, బుక్కరాయసముద్రంలోని జెడ్పీ పాఠశాలలో ఎమ్మెల్యే బండారు శ్రావణి జెండా వందనం చేశారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

ఎందరో మహనీయుల స్వాతంత్ర్య పోరాటం, ప్రాణత్యాగాల కారణంగానే మనమంతా స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామని, వారి స్ఫూర్తితో ముందుకు సాగుదామని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గుంతకల్లులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.వైవీఆర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగించాలని వైవీఆర్ పార్టీశ్రేణులకు సూచించారు.



పుట్లూరులో భారీ జెండాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



గుంతకల్లులో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



తాడిపత్రిలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి



గుంతకల్లులో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే జయరాం. చిత్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని



బుక్కరాయసముద్రంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి



యాడికిలో గాంధీ విగ్రహం వద్ద మానవహారం ఏర్పాటు చేసిన దృశ్యం



పెద్దవడుగూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న డీటీ వెంకటేశ్వరమ్మ



గుంతకల్లులో అవోపా ఆధ్వర్యంలో జెండాను ఎగరవేసి వందనం చేస్తున్న నాయకులు



గుంతకల్లు కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఎగురవేస్తున్న జడ్జి మంజుల



పెద్దపప్పూరులో ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు, కళాశాల విద్యార్థులు



గుంతకల్లు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయజెండాకు వందనం సమర్పిస్తున్న దృశ్యం



గుత్తిలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు



గుత్తిలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఏడీజే శ్రీహరి



గుత్తి రూరల్: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ



పామిడి ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



శింగనమల ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగుర వేసిన ఎంపీపీ యోగేశ్వరి



యల్లనూరు ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ



యల్లనూరు మండలం వెన్నపూసపల్లి హైస్కూల్లో జెండా వందనం చేస్తున్న జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి



నార్పల పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది



గార్లదిన్నె తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగర వేసిన తహసీల్దార్

జాతీయ సమ్మేళనం జయప్రదం చేయండి



మాట్లాడుతున్న రాజారెడ్డి

గుంతకల్లు: విశాఖలో సెప్టెంబర్ 1,2,3వ తేదీల్లో నిర్వహించే ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనం విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ వేల కోట్ల రూపాయలను మాఫీ చేసిందని గుర్తు చేశారు. ఇక పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కి కేవలం 4 లేబర్ కోడ్లను మాత్రమే అమల్లో ఉన్నాయని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులు ఆటో, హమాలీ, భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై జాతీయ సమ్మేళనాల్లో చర్చించి భవిష్యత్ కార్యచరణ నిర్ణయిస్తామన్నారు. కార్యక్రమలో నాయకులు రాజేష్‌గౌడ్, రాజు, చిరంజీవి, ఈశ్వరయ్య, చిదంబరి తదితరులు పాల్గొన్నారు.

శివాలయం ముఖద్వారం ప్రారంభం



శివాలయం ముఖ ద్వారాన్ని ప్రారంభిస్తున్న చైర్ పర్సన్ వన్నూర్‌బీ

గుత్తి: పట్టణంలోని మస్రోసత్రం వద్ద నూతనంగా నిర్మించిన శివాలయం (కాశీ విశ్వేశ్వర దేవాలయం) ముఖద్వారాన్ని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజారులు రమణ, రమణా ఆచారితో కలిసి పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పీరా, కౌన్సిలర్లు పుష్పావతి, సులోచన, కేవీ రమణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత ఉద్యోగాలు సాధించాలి



విద్యార్థికి బహుమతి అందజేస్తున్న బ్యాంక్ మేనేజర్ రమేష్‌కుమార్

శింగనమల: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సిండికేట్ బ్యాంక్ మేనేజర్ రమేష్‌కుమార్ సూచించారు. అంబేద్కర్ విద్యా జ్యోతి స్కాలర్ షిప్‌లను గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుజాతమ్మ, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ రాజేష్, సిబ్బంది వనితారెడ్డి, మురళీకృష్ణ, హరివరణ్, గంగాధర్, దివ్యశ్రీ, రవి, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌లో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న సీఐ, ఎస్ఐ

గుత్తి: పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ నబీ రసూల్‌తో పాటు పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆశా బేగం, ఏఎస్ఐలు నాగమాణిక్యం, రామచంద్రారెడ్డి, ఆజాద్, ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

మామిడి మొక్కల తొలగింపు

గుంతకల్లు రూరల్: అన్నదమ్ముల పొలం తగాదాల నేపథ్యంలో మండలంలోని నక్కనదొడ్డి గ్రామంలో గురువారం ఉదయం నాటిన 150 మామిడి మొక్కలను తొలగించారు. రూరల్ ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల మేరకు.. నక్కనదొడ్డి గ్రామానికి చెందిన ఆనంద్, లక్ష్మీనారాయణ, సుంకప్ప అన్నదమ్ములు. గత కొన్నేళ్లుగా ఆనంద్ సాగు చేసుకుంటున్న మూడెకరాల పొలం విషయంతో అన్నదమ్ముల మధ్య తగాదా ఏర్పడింది. ఈ క్రమంలో ఆనంద్ గురువారం ఉదయం తన పొలంలో నాటిన 150 మొక్కలను అన్నదమ్ముల కుటుంబ సభ్యులు తొలగించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్గానిక్ రైతులకు ఘన సన్మానం



ఆర్గానిక్ రైతులను సన్మానిస్తున్న దృశ్యం

గుత్తి: పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న బీజేపీ కార్యాలయం లో గురువారం ఐదుగురు ఆర్గానిక్ రైతులకు ఏడీజే వెంకటరాముడు, బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. గుత్తి, గుత్తి మండలంలోని ఉత్తమ ఆర్గానిక్ రైతులైన ఇసికాల గోపాల్‌శెట్టి (గుత్తి), రామకృష్ణ (గొందిపల్లి), శ్రీనివాసులు (బ్రాహ్మణ పల్లి), వెంకటనాయుడు (కరిడికొండ), శంకర్ (ఈశ్వరపల్లి)ను శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. ఏడీపీ వెంకటరాముడు మాట్లాడుతూ సేంద్రియ పంటలను సాగు చేసి లాభాలు ఆర్జించి అందరికీ ఆదర్శంగా నిలిచిన ఆర్గానిక్ రైతులను సన్మానించామన్నారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు మూలింటి బాలకృష్ణ, నారాయణరెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి: పట్టణంలోని బసవేశ్వర దేవస్థానంలోని క్రాంతి ట్రాన్స్‌పోర్టు కార్యాలయ ఆవరణలో గురువారం గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయ భాస్కర్, ఆయన సోదరుడు శివ కుమార్ పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు వంద మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. విజయ భాస్కర్ మాట్లాడుతూ దివంగత కరణం హనుమంతరావు కుటుంబ సభ్యుల సహకారంతో పేదలకు దుప్పట్లను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుడు సూర్యనారాయణ రెడ్డి, రైడ్స్ సంస్థ ప్రతినిధి జోసఫ్, సత్యసాయి కమిటీ కన్వీనర్ ఎంవీ రమణ, కోట గైడ్ రమేష్, శివకుమార్, సుధాకర్ నాయుడు, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి గాయాలు

పామిడి: మండలంలోని గజరాంపల్లి వంతెన క్రాస్ సమీపాన గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుత్తి మండలం అబ్బేదొడ్డి గ్రామానికి చెందిన ఎర్రిస్వామి(40) తీవ్రంగా గాయపడ్డాడు. ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు వెంటనే అతడిని 108లో పామిడి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఉత్తమ సేవలకు అవార్డులు

జిల్లావ్యాప్తంగా పలువురు ఉద్యోగులు గురువారం ఉత్తవ సేవా అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అనంతపురంలోని పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య, పన్నులు శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ వినోద్‌కుమార్ , ఎస్పీ మురళీ కృష్ణ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందున్నారు. – సాక్షి బృందం



మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న యాడికి సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ సూర్యనారాయణ



ఆనంద్‌బాబుఆచారి యాడికి ఆర్ఐ



సుధాకర్, వైద్యాధికారి, ఎద్దులపల్లి



విశ్వనాథరెడ్డి, మెడికల్ ఆఫీసర్, గుంతకల్లు



శ్వేత, డీటీ యల్లనూరు



వైద్యుడు లోకేష్ యల్లనూరు



కృష్ణదాస్ గుప్తా, డీఈ గుంతకల్లు



హనుమాన్‌నాయక్, సబ్ రిజిస్ట్రార్, యాడికి



గౌస్ మహమ్మద్ బాషా, ఎస్ఐ